సోమవారం : 09/04/2012

పాత సంచికలు | ఈ-పేపర్ | క్లాసిఫైడ్స్ | లాగిన్

సెర్చ్

హోమ్
ప్రపంచం
జాతీయం
రాష్ట్రీయం
జిల్లాలు
స్పోర్ట్స్
సినిమా
ప్రవాస భారతం
పెళ్ళిచూపులు
గ్యాలరీ
అభిప్రాయం
బిజినెస్
ఫ్యామిలీ
విద్య
బుల్లితెర
ఆదివారం
వాతావరణం
పుడమితల్లి
వ్యవ'సాయం'
కార్టూన్
బ్లాగ్స్
సండే క్లాసిఫైడ్స్
ఈ - పేపర్

హోం > వివరాలు

# సీపీ బ్రౌన్ తెలుగు ఫౌండేషన్ ఆవిర్భావం



లండన్: తెలుగు సాహిత్యానికి ఆంగ్లేయుడు సీపీ బ్రౌన్ అందించిన సేవలను స్మరించుకుంటూ లండన్ వేదికగా సీపీ బ్రౌన్ పేరుతో ఒక ఫౌండేషన్ స్థాపించామని తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ నిర్వాహకులు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ఫౌండేషన్‌ద్వారా తెలుగు సాహిత్య కార్యక్రమాలను విస్తృత స్థాయిలో రూపొందించేందుకు నిర్ణయించినట్టు ప్రకటించారు. ఈ మేరకు శనివారం పశ్చిమ లండన్ పరిధిలోని ఈసిల్‌వర్‌త్ అండ్ సియోన్ పాఠశాలలో తాల్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రథమ తెలుగు సభలు నిర్వహించినట్టు తెలిపారు.

వారు తెలిపిన వివరాల ప్రకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.గూటాల కృష్ణమూర్తి, ఆర్థర్ కాటన్ మనవడు రాబర్ట్ కాటన్ దంపతులు, పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, హంస అవార్డు గ్రహీత గోరేటి వెంకన్న, వాసిరెడ్డి నవీన్, శివారెడ్డి, ప్రత్యేక అతిథులుగా సహస్రావధాని డా.మేడసానిమోహన్, శ్రీమతి హేమ మాచెర్ల, ఫ్రెంచి - తెలుగు ప్రొఫెసర్ డేనియల్ తదితరులు హాజరైనట్టు పేర్కొన్నారు.

శశికళ తల్లం గీతంతో మొదలైన కార్యక్రమం, సీపీ బ్రౌన్ గురించి డా.వ్యాకరణం రామారావు కవిత్వంతో ఉత్తేజితమైంది. అనంతరం తాల్ చైర్మన్ వనం శ్రీధర్, వైస్ చైర్మన్ మహేష్ కుమార్, సాంస్కృతి కార్యదర్శి రాజరెడ్డి, తాల్ కార్యవర్గం సమక్షంలో సీపీ బ్రౌన్ సమాధి పరిరక్షణకు తీర్మానం చేసి ఆ బాధ్యతలను కమిటీకి అప్పగించారు. చివరగా శ్రీమతి ములుకుట్ల యోగ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

కాగా, ఈ సమావేశానికి ముందు శనివారం ఉదయం లండన్ పరిధిలోని కెన్సల్ గ్రీన్ సెమెట్రీలో ఉన్న బ్రౌన్ సమాధి వద్దకు తాల్ ప్రతినిధులు, కార్యక్రమ అతిథులు, రాబర్ట్ కాటన్ దంపతులు విచ్చేసి పునరుద్ధరించిన బ్రౌన్ సమాధి ఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలను మాదిన రామకృష్ణ, జొన్నలగడ్డ మూర్తి, అరవిందలు పర్యవేక్షించి సంధానకర్తలుగా వ్యవహరించారు.

**More Headlines**

| | |
|---|---|
| ▪ షారూఖ్‌పై 12న యేల్ వర్సిటీలో ప్రదర్శన | ▪ హిందూ వివాహాల చట్టబద్ధతకు బంగ్లా యోచన |
| ▪ శాన్‌ఫ్రాన్సిస్కోలో 'అనురాధ-హ్యాండ్లూమ్స్' ప్రదర్శన | ▪ 56 దేశాల్లో ఎయిర్ ఇండియా ఏజెంట్లు |
| ▪ ట్రినిడాడ్ పాఠశాలల్లో తబలా, డోలక్ శిక్షణ | ▪ నాట్స్ సంబరాలకు సారథుల నియామకం |
| ▪ పల్లె నుంచి.. ప్రపంచస్థాయికి.. | ▪ భారత మహిళా కార్మికులకు వాల్‌మార్ట్ శిక్షణ |
| ▪ బడ్డీటేర్స్ ఐక్యతా సందేశం | ▪ దక్షిణాఫ్రికాలో తెలుగువ్యక్తి మృతి |
| ▪ మలేషియాలో భారతీయుడి అరెస్ట్ | ▪ ఇండోఅమెరికన్లను సత్కరించనున్న జీఓపీఐఓ |
| ▪ సిస్టిక్ ఫైబ్రోసిస్‌పై పరిశోధనలో ఎన్నారై ముందడుగు | ▪ పెట్టుబడులకు భారత్ అనువైనది: స్వరాజ్‌పాల్ |
| ▪ భారత్-అమెరికా నావికాదళాల విన్యాసాలు | ▪ భారత్, చైనాల్లో పెరగనున్న పట్టణ జనాభా |
| ▪ శ్రీలంకకు భారత ఎంపీల బృందం | ▪ ఇంగ్లిష్ టీచర్లకు 'కేంబ్రిడ్జ్' ఉచిత ఆన్‌లైన్ కోర్సు |
| ▪ ముంబై కళాశాలతో బ్రిటిష్ వర్సిటీ ఒప్పందం | ▪ 'బ్రిటన్ ఇమ్మిగ్రేషన్ విధానాన్ని పరిశీలిస్తున్నాం' |

1 2 3

Back to Listing Page

e-paper click to download

Download Toolbar

%%CACHEBUSTER%%

ఉద్యోగ అవకాశాలు

Digital Marketing:
To Advertise in the site
Contact No:+91 9603462716
digitalmarketing@sakshi.com